క్లుప్తంగా

ఆలయ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): అయ్యప్ప ఆలయ వార్షికోత్సవాన్ని సక్సెస్ చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ అన్నారు. శనివారం ఆలయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 14న వసంత పంచమి రోజు ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించాలని కమిటీ నిర్ణయంచిందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి రాజేందర్‌నాథ్, చంద్రం, శ్రీనివాస్, కృష్ణారెడ్డి , ప్రశాంత్‌గౌడ్ తదితరులున్నారు

'రామారెడ్డి కళాశాలలో చేరండి'

రామారెడ్డి(ఎల్లారెడ్డి) : నాణ్యమైన బోధనతో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న రామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలో చేరాలని పదో తరగతి విద్యార్థులకు ప్రిన్స్‌పాల్ మధు శ్రీవాత్సవ, లెక్చరర్లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రామారెడ్డిలోని గిద్ద గ్రామంలో శనివారం పదో తరగతి విద్యార్థులకు రామారెడ్డి కళాశాలలో వసతులు, ఫలితాలను వివరించారు.

ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన



రాజంపేట : మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు మండల ఎంపీడీవో బాలకిషన్ తెలిపారు. ఇటీవల ప్రజాపాలన దరఖాస్తులో భాగంగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్ నెంబర్ల వెరిఫికేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రత్యేకాధికారి, తహసీల్దార్ మహేందర్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని లక్ష్మాపూర్‌లో సానిటేషన్ పనులను పరిశీలించారు. జీపీకార్యదర్శి ప్రవీణ్‌కుమార్ తదితరులున్నారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని సంతాయిపేట్‌లో ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమం శనివారం కొనసాగింది. జిల్లా కేంద్రంలోని పీవీనరసింహారావు తెలంగాణా పశువైద్యవిశ్వవిద్యాలయం పరిధిలోని డైరీ కళాశాలకు చెందిన విద్యార్థులు గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఎన్‌ఎస్‌ఎస్ అధికారి ఉమాపతి, అధ్యాపకులు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, కార్యదర్శి పరమేశ్వరి తదితరులున్నారు.

రెడ్డి సంఘం అధ్యక్షుడిగా లింగారెడ్డి



భిక్కనూరు : మండలంలోని తిప్పాపూర్ గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడిగా కుంట లింగారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. వర్కింగ్ ప్రెసిడెంటుగా ద్యావర సాయిరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎన్సు సురేందర్ రెడ్డి, మన్నె గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఏలేటి గణేశ్ రెడ్డి, కోశాధికారిగా వంగేటి దుర్గారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా వంగేటి భాస్కర్‌రెడ్డి, పడమటి బాపురెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు ఎన్నికయ్యారు.

అంజనాద్రి వద్ద పశువుల పట్టివేత



నిజాంసాగర్(జుక్కల్): బొలేరో వాహనంలో గోవధకు తరలిస్తున్న పశువులను శనివారం సాయంత్రం మండలంలోని బ్రహ్మణపల్లి అంజనాద్రి వద్ద బ్రాహ్మణపల్లి యువకులు పట్టుకున్నారు. బోధన్ ప్రాంతం నుంచి నారాయణఖేడ్ వైపు బొలేరా వాహనంలో 6 పశువులు (ఎద్దులు) తరలిస్తున్నారు. నాందేడ్- సంగారెడ్డి జాతీయ రహదారిపై సదరు వాహనం మరమ్మతు కాగా, అటువైపు వెళ్తున్న యువకులు నిజాంసాగర్ ఎస్సై రాజశేఖర్‌కు ఫోన్ ద్వారా సమాచారమిచ్చారు. ఎస్సై వెంటనే పశువులను గోశాలకు తరలించారు.

ఎల్‌వోసీ అందజేత

భిక్కనూరు : మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన యువకుడికి చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే కేవీఆర్ ఎల్‌వోసీ ఇప్పించారు. గ్రామానికి చెందిన సంపంగి శివ అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. అతడికి ఎమ్మెల్యే రూ. 1.50 లక్ష ఎల్‌వోసీ మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు అత్తెల్లి తిరుమలేష్, నరేందర్‌రెడ్డి తదితరులున్నారు.

వృథాగా వెటర్నరీ ల్యాబ్‌లు

- సిబ్బంది లేక ప్రారంభం కాని వైనం
- రక్త, మూత్ర, పాల పరీక్షలన్నీ నిజామాబాద్‌లోనే..
- ఫలితాల కోసం రోజుల తరబడి నిరీక్షణ



ఎల్లారెడ్డిలో వృథాగా పశువైద్యశాల ల్యాబోరేటరీ

ఎల్లారెడ్డి : జిల్లాలో పశువులకు సంబంధించి ల్యాబోరేటరీలు లేక పోవడంతో మూగ జీవాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని పాడి రైతులు ఆవేదన చెందుతున్నారు. పశువులకు సంబంధించి ఏవైనా రోగాలొస్తే వాటికి సంబంధించిన పేడ, మూత్రం, రక్తం, పాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌లకు వైద్య సిబ్బంది పంపిస్తారు. నియోజకవర్గ కేంద్రాల్లో వీటికి సంబంధించిన భవనాలను నిర్మించినప్పటికి ఇప్పటిదాకా సిబ్బందిని నియమించకపోవడంతో పాడి రైతులు వారి పాడి పశువులకు సంబంధించిన రక్త, మూత్ర, పాల పరీక్షలను ఉమ్మడి జిల్లా కేంద్రానికి తీసుకువెళ్తుండడంతో పరీక్షల ఫలితాలు రావడం చాలా ఆలస్యమవుతోందని ఆవేదన చెందుతున్నారు.

కామారెడ్డి విడిపోయినప్పటికీ..

ప్రైమరీ వెటర్నరీ ఆస్పత్రుల పరిధిలో మూగ జీవాలకు వైద్య పరీక్షలను నిర్వహించడం, టీకాలను వేయడం జరుగుతుంది. పశువులకు లేదా మేకలు, గొర్రెలకు సంబంధించి ఏవైనా అంతు చిక్కని రోగాలు వస్తే పరీక్షల కోసం వాటి నుంచి పేడ, రక్తం, మూత్రం, పాలు సేకరించి పరీక్షలకు పంపాలి. ఉమ్మడి జిల్లా నుంచి కామారెడ్డి జిల్లా విడిపోయినప్పటికి ఇంత వరకు జిల్లా కేంద్రంలో గాని ప్రాంతీయ ఆస్పత్రిల పరిధిలో గాని ల్యాబ్‌లను ఏర్పాటు చేయలేదు. దీంతో రైతులు 100కి.మీ దూరమైన నిజామాబాద్‌కు వెళ్లాల్సి వస్తోందని పాడి రైతులు ఆవేదన చెందుతున్నారు.

2016లోనే నిర్మాణం..

జిల్లాలో కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డిలో పశువులకు సంబందించి రక్త, మూత్ర, పాల పరీక్షల నిర్ధారణకు ల్యాబ్ భవనాలను 2016లోనే నిర్మించారు. కాని సిబ్బంది లేక ప్రస్తుతం ఆ భవనాలు వృథాగా ఉన్నాయి.

దూరభారం అవుతోంది..

పాడి గేదెలకు సంబంధించి పరీక్షలు చేయించాలంటే నిజామాబాద్ వెళ్లాల్సి వస్తోంది. జిల్లా కేంద్రంలో గాని ప్రాంతీయ ఆస్పత్రులలో గాని ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తే పాడి రైతులకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. – విఠల్, పాడి రైతు, ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డిలో పరీక్షలు చేస్తున్నాం..

ఎల్లారెడ్డి వెటర్నరీ ఆస్పత్రిలో మూగ జీవాలకు సంబంధించి మైక్రోస్కోప్ ద్వారా చేసే రక్త పరీక్షలు ఇక్కడ నిర్వహిస్తున్నాం. మిగితా పరీక్షలైన పాలు, పేడ రక్త, మూత్ర, పాల నిర్ధారణ పరీక్షలు నిజామాబాద్‌లోనే నిర్వహిస్తారు. – సుభాశ్, ఏడీ, ఎల్లారెడ్డి

'డబుల్ ఇళ్ల'పై శ్వేతపత్రం విడుదల చేయాలి



మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న సోమేశ్వర్ గ్రామస్తులు

బాన్సువాడ : బాన్సువాడ నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లపై ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి శ్వేతపత్రం విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని సోమేశ్వర్ గ్రామంలో 150 మంది గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో కేసీఆర్ సీఎం అవుతారని ఆయన కుమారుడు కేటీఆర్ అంటున్నారని, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం మాత్రం అసెంబ్లీలో ప్రభుత్వానికి పూర్తిగా సహకారం అందిస్తామని చెప్పడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికే రెండు గ్యారంటీలు అమలు చేశామని మిగితావన్ని త్వరలోనే అమలు చేస్తామన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లపై పూర్తి స్థాయిలో విచారణ చేయిస్తామని, ఎత్తొండ గ్రామంలోనే సుమారు రూ.48 లక్షల వరకు లబ్ధిదారులకు బిల్లులివ్వలేదన్నారు. కాంట్రాక్టర్ల మెడలు వంచి బిల్లులు వసూలు చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. నిజాంసాగర్ ఉప కాలువల మరమ్మతులకు బీర్కూర్ మండలానికి రూ. కోటి 29 లక్షలు మంజురయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నార్ల రత్నకుమార్, నాయకులు మాసాని శ్రీనివాస్‌రెడ్డి, యలమంచలి శ్రీనివాస్ రావు, శేఖర్‌రెడ్డి, నార్ల ర ఘు, నార్ల సురేష్, శంకర్‌గౌడ్, నందురెడ్డి, పిట్ల నారాయణ, మొగులయ్య, నరేందర్, లయక్, యునుస్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలి

బాన్సువాడ రూరల్ : మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలలో చదువుకున్న విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దడానికి అధ్యాపకులు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ బాన్సువాడ నియోజకవర్గం ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి కోరారు. శనివారం ఆయన పార్టీ నాయకులతో కలిసి గురుకుల విద్యాలయాన్ని సందర్శించారు. మౌలిక సదుపాయాలు, సమస్యలను ప్రిన్సిపల్ ధనలక్ష్మిని అడిగి తెల్సుకున్నారు. పాఠశాలకు శాశ్వత భవనం విషయమై ప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతానన్నారు. కార్యక్రమంలో నాయకులు నార్లరత్నకుమార్, మాసాని శ్రీనివాస్‌రెడ్డి, నార్ల సురేష్, శంకర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

7వ రోజుకు చేరిన నిరసన దీక్షలు



టేక్రియాల్‌లో నిరసన దీక్షలు చేస్తున్న గ్రామస్తులు

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని టేక్రియాల్ గ్రామంలో 13వ వార్డు కౌన్సిలర్ జె శంకర్‌రావు మొండి వైఖరిని నిరసిస్తూ చేపట్టిన శాంతియుత నిరసన దీక్ష శనివారం నాటికి 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మేడుదుల రాజు, కుంటి పెద్ద బాలరాజు, పెద్ద పోతన్న గారి స్వామి, రమేష్, గడ్డమీది సత్యనారాయణ, సుంకరి చిన్న బాలయ్య, కొత్తపల్లి స్వామి, జమాల్‌పూర్ లక్ష్మణ్‌లు మాట్లాడారు. నిరసన దీక్షను స్థానిక పరిశీలిస్తున్నప్పటికీ స్పందన లేదన్నారు. బీడీ కార్మికుల ప్లాట్లు నిరుపేద ప్రజలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత ఏడు రోజులుగా నిరసన దీక్ష చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కొత్తపల్లి శంకర్, నరేష్, మద్దికుంట బాలరాజు తదితరులున్నారు.

మండలాల వారీగా సదరం శిబిరాలు ఏర్పాటు చేయాలి



కామారెడ్డి టౌన్ : జిల్లాలో దివ్యాంగులకు ధృవీకరణ పత్రాల కోసం మండలాల వారిగా సదరం శిబిరాలను ఏర్పాటు చేయాలని విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చిప్ప దుర్గా ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలో జిల్లా కేంద్ర ఆస్పత్రిలో ప్రతినెల కేవలం 100 మందికి మాత్రమే అవకాశం ఇస్తున్నారని దీంతో దివ్యాంగులు స్లాట్ బుకింగ్ కోసం తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. నాయకులు గాడి నర్సింలు, బంటు స్వామి, రాజు, చిట్యాకి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే పోచారం బర్త్‌డే



సాయి ఆలయంలో పూజలు చేస్తున్న పోచారం

బాన్సువాడ : మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం బాన్సువాడలో ఘనంగా నిర్వహించారు. ఉదయం తిమ్మాపూర్ వెంకటేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే పూజలు చేశారు. నెమ్లి సాయిబాబా ఆలయంలో పూజలు చేశారు. మధ్యాహ్నం బాన్సువాడలోని తన స్వగృహంలో కేక్ కట్‌చేశారు. పీబీఆర్ అభిమానులు నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సందర్శించారు. డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి ఉన్నారు.



రక్తదానం చేస్తున్న కార్యకర్తలను అభినందిస్తూ..

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని నెమ్లిలో షిర్డీసాయి ఆలయంలో శనివారం మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం బర్త్‌డే వేడుక జరిపారు. మండల పార్టీ కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్, ఎంపీపీ పాల్య విఠల్, ఎంపీటీసీ నాయిని హన్మండ్లు, నాయకులు ఖలీల్, చంద్రశేఖర్ తదితరులున్నారు.

ఘనంగా ఉర్సు



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలో శనివారం మస్తాన్ షావలీ ఉర్సు వేడుకలు ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఫతియోద్దీన్ ఇంటి నుంచి గంధం తీసుకొని గ్రామంలో ప్రధాన వీధుల గుండా అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ తీశారు. అనంతరం పాత పోలీస్‌స్టేషన్ వద్ద దర్గాలో ప్రార్థనలు చేశారు.

నిరుద్యోగ సమస్యను రూపుమాపాలి



మాచారెడ్డి : నిరుద్యోగ సమస్యను రూపు మాపాలనే ఉద్దేశ్యంతో ప్రైవేట్ కంపెనీల సౌజన్యంతో ఇంటర్వ్యూలు నిర్వహించామని మాచారెడ్డి ఎంపీపీ నర్సింగ్‌రావు అన్నారు. శనివారం పాల్వంచలోని ఎల్పుగొండలో నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగ నియామకపత్రాలు అందించారు. మాజీ సర్పంచ్ తిరుపతిరావు, విండో చైర్మన్ పూల్‌చంద్‌నాయక్, శ్రీధర్‌రావు తదితరులున్నారు.

డీఈవోకు ఆన్‌డ్యూటీ పత్రాలు అందజేత



కామారెడ్డి టౌన్ : ఈనెల 11, 12 తేదీల్లో ఖమ్మంలో జరిగే టీపీటీఎఫ్ విద్యా వైజ్ఞానిక మహాసభలకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆన్ డ్యూటీ సౌకర్యం పత్రాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ అనిల్‌కుమార్ శనివారం డీఈవో ఎస్.రాజుకు అందజేశారు.

ప్రదర్శనను జయప్రదం చేయాలి

మాచారెడ్డి : ఖమ్మంలో ఈనెల 11,12వ తేదిల్లో జరిగే టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను సక్సెస్ చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి అనిల్‌కుమార్ కోరారు. శనివారం ఆయన మాచారెడ్డి మండల కేంద్రంలో మాట్లాడారు. మాచారెడ్డి టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు రాజుకుమార్, ప్రధానకార్యదర్శి నాంపల్లి తదితరులున్నారు.

రక్తదాన శిబిరం



ఎల్లారెడ్డిలో రక్తదానం చేస్తున్న యువకులు

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి పోలీసు శాఖ, రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 40 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో డీటీవో వాణి, ఆర్డీవో ప్రభాకర్, డీఎస్పీ శ్రీనివాసులు, ఎంవీఐ శంకర్‌నారాయణ, సీఐ రవీందర్‌నాయక్, ఎస్సై మహేష్, తహసీల్దార్ మహేందర్‌కుమార్, రెడ్‌క్రాస్ మండల అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి తదితరులున్నారు.

కొనసాగుతున్న వైద్య పరీక్షలు

నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్ నగర్ మండలంలోని కొమలంచలో శనివారం ఐదో రోజు ఉచిత వైద్య శిబిరం కొనసాగుతుంది. గ్రామంలోని బండ గల్లి, కుర్మ గల్లిలో ప్రతిఒక్కరి ఆరోగ్యసమస్యలు తెలుసుకున్నారు. ఆయా కాలనీల్లోని 196 మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. మందులు అందజేశారు. పీహెచ్‌సీ వైద్యుడు రోహిత్, స్థానిక హెల్త్ అధికారిణి సలోమి, ఆరోగ్య కార్యకర్త స్వప్న తదితరులున్నారు.

బాధ్యతల స్వీకరణ

రామారెడ్డి ఎస్సైగా విజయ్‌కొండ



పిట్లం(జుక్కల్)/రామారెడ్డి : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై విజయ్‌కొండ రామారెడ్డి పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. శుక్రవారం రాత్రి పిట్లం పోలీస్ స్టేషన్‌లో వీడ్కోలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ సంఘం నాయకులు, పోలీస్‌స్టేషన్ సిబ్బంది బదిలీపై వెళ్తున్న ఎస్సై విజయ్‌కొండకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్వికేట్ రాంరెడ్డి, బోడ్లరాజు, అద్నాన్ మహి, అశోక్, మోహ్మద్, అఖిల్, సహకార సంఘం డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి యాదగిరి, మండల అధ్యక్షుడు లక్ష్మణ్, జితేందర్, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రామారెడ్డి ఎస్సైగా కొండ విజయ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. రామారెడ్డి ఎస్సైగా బాధ్యతలు నిర్వహించిన సుధాకర్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో కొండ విజయ్‌కి పోస్టింగ్ ఇచ్చారు.

ఉత్తమ సేవలందిస్తా: సీఐ సంతోష్ కుమార్



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని లింగంపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం నూతనంగా వచ్చిన సీఐ సంతోష్‌కుమార్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు చేదోడువాదోడుగా ఉంటూ ఉత్తమ సేవలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగారావు తదితరులు పాల్గొన్నారు.

బీబీపేట ఎస్సైగా ప్రభాకర్



బీబీపేట : మండలంలో నూతన ఎస్సైగా ఎం ప్రభాకర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై అనిల్ కామారెడ్డికి బదిలీ కాగా ఆయన స్థానంలో కామారెడ్డిలో వీఆర్‌లో పనిచేస్తున్న ప్రభాకర్ బీబీపేటకు బదిలీపై వచ్చారు.

దోమకొండ ఎస్సైగా గణేశ్



దోమకొండ : దోమకొండ ఎస్సైగా గణేశ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఎల్లారెడ్డి నుంచి ఆయన దోమకొండకు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన మురళిని హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేసినట్లు తెలిసింది. కొత్తగా విధుల్లో చేరిన ఎస్సై గణేశ్‌ను సిబ్బంది సన్మానించారు.

సీఐ కృష్ణకు సన్మానం



బాన్సువాడ : బాన్సువాడ సీఐగా వచ్చిన కృష్ణను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. దుబ్బాక నుంచి బదిలీపై బాన్సువాడకు వచ్చిన సీఐకి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో సన్మానించారు. సీఐని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాసాని శేఖర్‌రెడ్డి, నార్ల రాఘవేందర్, అక్బర్ తదితరులున్నారు.

సమాచారం..

నేడు మున్నూరుకాపు విద్యార్థులకు చెక్కుల పంపిణీ

కామారెడ్డి అర్బన్: మున్నూరుకాపు కాచిగూడ ట్రస్ట్ ద్వారా స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ఈనెల 11న ఆదివారం ఉదయం 11 గంటలకు కామారెడ్డి వైద్యకళాశాల వద్ద మున్నూరుకాపు జిల్లా సంఘ భవనంలో చెక్కుల పంపిణీ చేయనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు మామిండ్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శి పెట్టిగాడి అంజయ్య, సమన్వయకర్త నీలం నర్సింలు ఒక ప్రకటనలో తెలిపారు. పదోతరగతి వారికి రూ.1500, ఇంటర్ వారికి రూ.1750, డిగ్రీ వారికి రూ. 3 వేలు, పీజీ వారికి రూ. 4 వేల చొప్పున 71 మందికి పంపిణీ చేస్తామని మున్నూరుకాపు సంఘం నాయకులు పేర్కొన్నారు.

ఆర్ష గురుకులంలో గాయత్రి యాగం

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి పట్టణ పరిధిలోని పాతరాజంపేట శివారులో ఉన్న ఆర్ష గురుకులంలో పంచకుండీయ ద్విశత గాయత్రీ మహాయాగం నిర్వహించనున్నట్టు ఆర్షగురుకులం ప్రతనిధి సత్యమిత్ర ఆర్య తెలిపారు. ఈనెల 11న ఆదివారం ఉదయం 8 గంటలకు 41వ యోగసాధన శిబిరం ముగింపు సందర్భంగా యాగం చేస్తున్నామని, ఆసక్తిగల వారు హాజరు కావాలన్నారు.

ఆధ్యాత్మికం

అల్లమా ప్రభు జాతరలో రథసప్తమి

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని బొమ్మన్‌దేవ్ పల్లిలో ఉన్న అల్లమా ప్రభు జాతరలో శనివారం రథ సప్తమి నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో శుక్రవారం అర్ధరాత్రి అగ్నిగుండం నిర్వహించి భక్తి శ్రద్ధలతో నిప్పులపై భక్తులు నడిచారు. శనివారం ఆలయ ప్రాంగణంలో రథాన్ని అలంకరించి ఆలయ వీధుల్లో స్వామి వారిని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు కుస్తీ పోటీలు

బొమ్మన్‌దేవ్ పల్లిలో జరుగే అల్లమా ప్రభు జాతరలో ఆదివారం కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి కర్ణాటక, మహారాష్ట్ర నుండి మల్ల యోధులు వస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొని గెలుపొందిన వీరులకు బహుమతులు అందిస్తామన్నారు.

శబరిమాత ఆశ్రమంలో ప్రత్యేకపూజలు



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని శబరిమాత ఆశ్రమంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్త బృందాలచే భజన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అన్నదానం ఏర్పాటు చేశారు.

దేవునిపల్లి శివాలయంలో..



కామారెడ్డి రూరల్ : కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లి శివాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని అర్చకులు శశికాంత్‌శర్మ, శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో అర్చనలు, అభిషేకాలు చేశారు. మహారాజ పోషకులు ఉరుదొండ రాజయ్య, రవి వనిత, నరేష్ లౌక్య, నాగరాజు, ప్రవీన్ నందిని ఆధ్వర్యంలో శివ స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శివభిక్ష కమిటీ అధ్యక్షుడు నిట్టు నారాయణరావు, ప్రతినిధులు తన్నీరు శేఖర్, లద్దూరి లక్ష్మీపతియాదవ్ తదితరులు ఉన్నారు.

జగదాంబ మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయాల్లో..



పిట్లం(జుక్కల్) : మండలంలోని సిద్దాపూర్ తండా జగదాంబ మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయంలో శనివారం ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ 5వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం చేశామన్నారు. పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్, ఏబీఎస్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బద్యనాయక్, తండా పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఆలయ ప్రథమ వార్షికోత్సవం

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలకేంద్రం గోపాల్‌పేటలోని శ్రీ నిత్య అభయాంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజరుల ప్రత్యేక పూజలు, అన్నదానం చేశారు.

మాజీ సర్పంచ్‌కు సన్మానం

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండలంలోని కాటేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ విఠల్‌కు శనివారం కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లప్ప పటేల్, గ్రామ అధ్యక్షులు మొహిద్దిన్ పటేల్, నాయకులు గంగాగౌడ్, మొగులా గౌడ్, విజయ్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

బాన్సువాడ రూరల్ : మండలంలోని సోమేశ్వర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు శనివారం లయన్స్‌క్లబ్ బాన్సువాడ అధ్యక్షుడు అంజిరెడ్డి నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. బాన్సువాడ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నోటు పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. క్లబ్ కోశాధికారి వెంకటరమణ, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ప్రశాంత్, మొగులయ్య తదితరులున్నారు.

సేవాలాల్ జయంతిని సెలవుగా ప్రకటించాలి

లింగంపేట(ఎల్లారెడ్డి) : గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా 15వ తేదీన ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని మండల బంజారా అధ్యక్షుడు గన్నునాయక్ డిమాండు చేశారు. మండల కేంద్రంలో మాట్లాడారు. ఈనెల 15న జయంతి వేడుకలకు గిరిజనులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి విఠల్‌నాయక్, దేశ్యానాయక్, రవీందర్ నాయక్, సక్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు పెంపొందించాలి

లింగంపేట(ఎల్లారెడ్డి): విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోదించి విద్యా ప్రమాణాలను పెంపొందించాలని ఇన్‌చార్జి హెచ్ఎం వహీద్‌సిద్దిఖీ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రైమరీ లెవల్ కాంప్లెక్ సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులకు తరగతి గదిలో బోధనోపకరణాలు ఉపయోగించి విద్యా బోదన చేయాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి రాములు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ఎంపీపీపై చర్యలు తీసుకోవాలి

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి చెప్పుల దండ వేసిన ఫొటోను జీపీ గ్రూప్‌లో పోస్ట్ చేశారని ఎంపీపీ ప్రతాప్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎంపీపీ ప్రతాప్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఎంపీపీ శుక్రవారం మధ్యాహ్నం 2.30 నిమిషాలకు పెద్ద కొడప్‌గల్ జీపీ గ్రూప్‌లో సీఎం ఫోటో షేర్ చేశారన్నారు.

ప్రతిఒక్కరూ పప్పుదినుసులు తీసుకోవాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : ప్రతి ఒక్కరు ఆహారంలో పప్పుదినుసులు తీసుకోవాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్సిటీ, బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలకు చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థులు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని రైతువేదికలో పప్పు దినుసుల దినోత్సవం సందర్భంగా పప్పు ధాన్యాల గురించి వివరించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కామారెడ్డి & ఎల్లారెడ్డి
96034 62494
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
బాన్సువాడ: యం. మధుసూధన్ : 9951027699
ఎల్లారెడ్డి: డి. యల్. ఎన్. గౌడ్ : 6300453108
కామారెడ్డి : కె. రాజు : 9949699861
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899